

19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు 9


హైడ్రా కమిషనర్ గన్ మెన్

# తూపాకితో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం

- ఎల్బీనగర్ కామినేని దవాఖానలో చికిత్స
- ఆర్థిక ఇబ్బందులు, బెట్టింగ్ యాప్‌లకు బానిస
- పరామర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్






హయత్ నగర్, మేజర్ న్యూస్: హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగత గన్ మెన్ ఆదివారం తన తూపాకితో కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు వెంటనే ఎల్బీనగర్ లోని కామినేని దవాఖానకు తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, బెట్టింగ్ యాప్ ల్లో నగదు కోల్పోవడంతో గన్ మెన్ ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం.

వివరాల్లోకి వెళ్తే... 2020 బ్యాచ్‌కు చెందిన ముత్యాలపాయటి కృష్ణచైతన్య ఏఆర్ కానిస్టేబుల్ (హైదరాబాద్)గా ఉద్యోగం చేస్తూ మునగనూర్ పరిధిలోని సాయిసూర్యనగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో నివాసం ఉంటున్నాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగత భద్రతా అధికారిగా కృష్ణచైతన్య పనిచేస్తున్నాడు. కాగా, ఆదివారం కృష్ణచైతన్య తన నివాసంలో సర్వీస్ పిస్టల్‌తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎల్బీనగర్ లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనకు గల కారణం ఇంకా తెలియరాలేదు. కృష్ణచైతన్య ఇటీవలే ఓ బెట్టింగ్ యాప్ లో భారీ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణచైతన్య ఆత్మహత్యయత్నానికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

విషమంగా కృష్ణచైతన్య ఆరోగ్య పరిస్థితి

కృష్ణ చైతన్య తన సర్వీసు రివ్వాలర్ తో తలకు గురిపెట్టుకుని కాల్చుకున్నాడు. అపస్మారక స్థితిలో ఉన్న కృష్ణచైతన్యకు కామినేని దవాఖానలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మెదడుకు చేసిన సిటి స్కాన్‌లో పుర్రెకు, మెదడుకు తీవ్రమైన పగుళ్లు ఉన్నట్లు గుర్తించిన న్యూరోసర్జన్లు శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం కృష్ణచైతన్య ఇంటెన్సివ్ న్యూరోక్రిటికల్ కేర్‌లో ఉన్నారు.

పరామర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

గన్‌మ్యాన్ కృష్ణచైతన్య ఆత్మహత్యయత్నం విషయం తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ కామినేని ఆస్పత్రికి చేరుకుని, అతని ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ.. ఆర్థిక సమస్యల కారణంగానే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఈ విషయాన్ని సంచలనం చేయెద్దని సూచించారు. అతను ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు.

మిగతా 3లో

# అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ గాజులరామారం గ్రామంలో దాదాపు రూ. 47లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రాధాన్యత అని, ముఖ్యంగా బస్తీలు, కాలనీల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో గాజులరామారం డివిజన్‌ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, హమీద్, ప్రసాద్, జునైద్, శ్రవణ్, గౌస్, అఖిల్, విజయ్ కుమార్, కాలనీ వాసులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, జగన్, వెంకటస్వామి, రవి, కృష్ణ, గిరి, జీతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నా

# పది మందికి ఉపయోగపడే పనులు చేయడం అభినందనీయం

-టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్:పది మందికి ఉపయోగపడే పనులు చేయడం సర్వత్రా అభినందనీయం అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు. లయన్స్ క్లబ్ అభయ బంజారా సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఎస్ఆర్ నగర్ చౌరస్తాలోని ఉమేశ్ చంద్ర విగ్రహ సమీపంలో నిర్వహించిన శిబిరాలకు కోట నీలిమ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని ప్రశంసించారు. రక్తదాతల కారణంగా ఎంతో మంది ప్రాణాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నిర్వాహకుడు రవికిరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రవికిరణ్ మాట్లాడుతూ జనరల్ ఫిజిషియన్, నెఫ్రాలజీ, అర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఐ స్పెషాలిటీ, గైనకాలనీ విభాగాలకు చెందిన వైద్యులు శిబిరంలో సేవలందించారని పేర్కొన్నారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలను తెలియజేశారు. పేదల ఆరోగ్య సంరక్షణ కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో వైద్యులు సందీప్ రామన్, వంశీ నిమ్మగడ్డ, ముషారఫ్, హరిదేవరాయ చౌదరి, సాయికుమార్ నాగేందర్, వసుంధర, స్వర్ణ, నిర్వాహకుడు రవికిరణ్ సతీమణి రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వారు గర్వించదగ్గ గొప్ప వ్యక్తి

# టంగుటూరి వీరేశలింగం పంతులు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : తెలుగు వారు గర్వించదగ్గ గొప్ప వ్యక్తి ఆంధ్ర కేసరి టంగుటూరి వీరేశలింగం పంతులు అని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు అన్నారు. ప్రకాశం ఇన్స్టిట్యూట్ డెవలప్మెంట్ స్టడీస్ సర్వసభ్య సమావేశం వెల్ఫేర్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్. రామచంద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకాశం పంతులు గొప్పతనాన్ని కొనియాడారు. సంస్థ చేస్తున్న సేవా కృషిని అభినందించారు. సంస్థ చేస్తున్న సేవలకు తాను కూడా పూర్తిగా తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కార్యదర్శి టంగుటూరి శ్రీరాం మాట్లాడుతూ ప్రకాశంపంతులు తెలుగు రాష్ట్రాలలో సుపరిపాలనా దక్షుడని పేరు ఉందని, కులమతాలకు అతీతంగా ఈ సంస్థ పని చేస్తుందని అందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చైర్మన్ పి. మోహన్ రావు, వైస్ చైర్మన్ నరసింహారావు, సివి రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీరామ్ , సెక్రెటరీ నిరంజన్ , కోశాధికారి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాధా కిషన్ రావు, వాణి ప్రదీప్, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రంగనాథ్, టీవీ రావు, ఫణిభూషణ్, పి మోహన్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
22 డిసెంబర్ 2025

## శ్రీనివాసపురం కాలనీలో ఘనంగా సద్గురు శివానందమూర్తి జయంతి కార్యక్రమం

▶▶ వనస్థలిపురం భక్త సమాజం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ ▶▶ శివానందమూర్తి సేవలు, గొప్పతనాన్ని కొనియాడిన వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సద్గురు శ్రీ శివానంద మూర్తి జయంతి సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం, శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో వనస్థలిపురం భక్త సమాజం వారి నూతన సంవత్సరం (2026) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం శ్రీనివాసపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, పిటిజివి రంగాచారి, పద్య బంధకవి అన్నమరాజు ప్రభాకర్, ఆత్మీయ అతిధి ఫిలింసెన్సార్ బోర్డు మెంబర్ సిరిపురం అప్పారావు, పంపన వెంకటేశ్వర్‌రావు, బిటి ప్రసాద్‌లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి తదనంతరం 2026 సంవత్సరం నూతన కాలమానిని రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పెద్దల సమక్షంలో శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులు పి. గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



తదుపరి సభలో వక్తలు పిటిజివి రంగాచారి, అన్నమరాజు ప్రభాకర్ రావు, సిరిపురపు అప్పారావు, పి. గోపాల్‌రెడ్డి లు సద్గురు శివానందమూర్తి గొప్పదనాన్ని, వారి జయంతి యొక్క ఉద్దేశాన్ని తెలియజేశారు. సభ అనంతరం కంభంపాటి శేషాచలపతి, సద్గురు శివానందమూర్తి యొక్క గొప్పతనాన్ని వారి యొక్క మహిమలను తెలియజేస్తు సభకు విచ్చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తు వందన సమర్పణ చేశారు. తదనంతరం విజయదుర్గా మహిళా మండలి వారిచే శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం కార్యక్రమానికి మహిళలు విశేష సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

▶▶ సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి ▶▶ మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీలో సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా గత 18 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఎంతో మానసిక సంతృప్తి కలుగుతుందని సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు, కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా వేసవిలో చలివేంద్రాలు, వర్షాకాలంలో ఉచిత వైద్య శిబిరాలు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ, ఇతర జాతీయ, సంప్రదాయ పండుగల సందర్భాలలో చీర లు, దుస్తుల పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహించే గద్దె విజయ్‌నేత ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య కార్మికులకు దప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి తన వంతు సేవ చేయాలన్న సంకల్పంతో గత 18 సంవత్సరాలుగా తన వంతు సేవలు అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర్‌రావు, శేఖర్, గిరి, కిరణ్, వెంకట్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెముక శస్త్రచికిత్సల్లో కొత్త శకం

**తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా స్పైన్ రోబో, - శస్త్రచికిత్సల్లో అత్యంత కచ్చితత్వం: కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:ప్రపంచంలో, దేశం లో ఏ మూలనైనా వైద్యరంగంలో కొత్త ఆవిష్కరణలు వస్తే వాటిని వెంటనే అందిపుచ్చుకోవడం తమ ఆస్పత్రికి అలవాటని కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు. ఆదివారం నగరంలోని నోవోటెల్ హోటల్లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా స్పైన్ రోబోను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వెన్నెముకకు సంబంధించిన శస్త్రచికిత్సల్లో అత్యంత కచ్చితత్వం అవసరం అవుతుంటుందని, ఈ విషయంలో ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో రోబోను ఎవరూ వాడలేదని, తొలిసారిగా తాము దీన్ని ఆవిష్కరించి, వెన్నెముక శస్త్రచికిత్సల్లో ఓ సరికొత్త శకానికి తాము నాంది పలికామని డాక్టర్ భాస్కరరావు చెప్పారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, కిమ్స్ ఆస్పత్రి న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ మానస్ కుమార్ పాణిగ్రాహి మాట్లాడుతూ.. అమెరికాకు చెందిన మెడ్‌ట్రానిక్స్ కంపెనీ తయారుచేసిన ఈ స్పైన్ రోబో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో ఉండబోతోంది. ఆపరేషన్ చేసేటప్పుడే మనం సీటీ స్కాన్ తీసి, దాన్ని రోబోకు పంపుతాం. దానివల్ల పేషెంటుకు వేసే స్క్రూలు గానీ, ఎముక ఎంతమేర కత్తిరించాలన్న విషయాలను గానీ ముందుగానే దానికి సూచిస్తాం. అప్పుడు అది 99.9% కచ్చితత్వంతో ఆ స్క్రూలను బిగిస్తుంది. దానివల్ల స్క్రూలు పక్కన ఉండే నరాలకు తగలడం లాంటి సమస్యలు రావు.అలాగే ఆపరేషన్ చేసేటప్పుడు నరం డ్యామేజి అవ్వడం గానీ ఉండవు. దానివల్ల రోగులు బాగా కోలుకుంటారు అని చెప్పారు. కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ, చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి మాట్లాడుతూ, మోకాళ్ల మార్పిడికి, ఇతర ఆపరేషన్లకు రోబోలను వాడడం



ద్వారా పూర్తి కచ్చితత్వాన్ని సాధించేవాళ్లమని, ఇప్పుడు వెన్నెముక శస్త్రచికిత్సల్లోనూ వీటిని తీసుకురావడం ద్వారా కిమ్స్ ఆస్పత్రి కొత్త చరిత్రను సృష్టించిందని అన్నారు.

కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ మినిమల్లీ ఇన్వేజివ్ స్పైన్ సర్జన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య మాట్లాడుతూ, రోబోటిక్ సర్జరీ విధానం రావడం వల్ల ప్రధానంగా చిన్న పిల్లల్లో ఏవైనా వెన్నెముక సంబంధిత సమస్యలు వచ్చినా,గూని ఉన్నా కూడా చాలా సున్నితత్వంతో ఆపరేషన్ చేయడానికి వీలవుతుంది. పిల్లలకు ఇలాంటి శస్త్రచికిత్సలు చేసేటప్పుడు నూటికి నూరుశాతం కచ్చితత్వం ఉండాలి. రోబోతో అది తప్పక సాధ్యమవుతుంది అని తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ న్యూరోసర్జన్, మినిమల్లీ ఇన్వేజివ్ స్పైన్ సర్జన్ డాక్టర్ బీవీ సవిత్ర్ శాస్త్రి మాట్లాడుతూ,స్పైన్ సర్జరీకి సంబంధించి రోబోలను ఉపయోగించడం ఇప్పటివరకు మనదేశంలో నాలుగైదు చోట్ల మాత్రమే ఉంది. అందులోనూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కడా లేదు.తొలిసారిగా రోగులకోసం కిమ్స్ కొండాపూర్ ఆస్పత్రిలో ఈ సర్జికల్ రోబోను ప్రవేశపెట్టడం ద్వారా రోగులకు అత్యున్నత స్థాయి వైద్యాన్ని అందించగలమని చెబుతున్నందుకు సంతోషిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో కోల్‌కతాలోని కొఠారీ మెడికల్ సెంటర్ స్పైన్ సర్జరీ విభాగాధిపతి, స్పైన్ ఫెలోషిప్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ సౌమ్యజిత్ బసు మాట్లాడి, అత్యాధునిక టెక్నాలజీని తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేస్తున్నందుకు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు.

## శెట్టిలాల్‌శర్మ మరణం విశ్వకర్మ జాతికి తీరని లోటు

అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ ఉన్నతి కోసం పరితపించి, ముఖ్యంగా విశ్వకర్మల అభ్యున్నతికోసం పోరాడిన శెట్టిలాల్ శర్మ మరణం విశ్వకర్మ సమాజానికి తీరని లోటన అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. విశ్వకర్మ జాతీయ నాయకులు శెట్టి లాల్ శర్మ మరణం పట్ల విశ్వకర్మ నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తు సాగర్ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో శర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జాతి కోస ఆయన చేసిన సేవలు, అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలను వారు గుర్తు చేస్తు వారి ఆశయ సాధన కోసం విశ్వకర్మ నాయకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, మహిళా గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణ ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కొల్లోజు సురేష్‌చారి, వోరువాల వీరేష్‌చారి, మేడిపల్లి వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లేఖ సాహిత్య సేవా రత్న అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్, కవి మోటూరి నారాయణరావు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత మోటూరి నారాయణరావుకు లేఖ సాహిత్య సేవా రత్న అవార్డు లభించింది. నగరంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన లేఖ వార్షికోత్సవ కార్యక్రమంలో సమాజ సేవకులు, సాహితీవేత్తలకు అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యులు, ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం అధ్యక్షుడు డివి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ నాయకులు పోలుహామంతి ఉమామహేశ్వరరావు, అక్కుమహంతి రాజా, ఇతర రాష్ట్రాల నాయకులు, లేఖ టీ ప్రతినిధులు జేవీ చంద్రబాబు, మంత్రి నరసింహారావు, ఎస్. నరహరినాథ్, దశమంత్రి నరేశ్, ప్రముఖ సాహితీవేత్తలు శేఖరమంత్రి, సదాశివుని లక్ష్మణరావు పాల్గొన్నారు.సాహితీ చైతన్య కిరణాలు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బోగెల ఉమా కవి చేతుల మీదుగా మోటూరి నారాయణరావు లేఖ సాహిత్య సేవా రత్న అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండున్నర దశాబ్దాల పాత్రికేయ జీవితంలోనూ, సాహిత్య%-%సామాజిక సేవల్లో తనకు ఆత్మసంతృప్తి ఉందన్నారు. కలం కేవలం ఆదాయ సాధనమే కాకుండా సమాజ చైతన్యానికి మార్గదర్శిగా నిలవాలని పేర్కొన్నారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, శేరిలింగంపల్లి రచయితల సంఘం, ఎస్వీ ఫౌండేషన్ వంటి సంస్థల ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. అవార్డు ప్రదానం చేసిన లేఖ టీంకు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మరియమ్మ అమ్మవారి బోనాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ లోని బౌరంపేట్ లో శ్రీశ్రీశ్రీ మరియమ్మ అమ్మవారి బోనాల జాతర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుతున్న శ్రీశ్రీశ్రీ మరియమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు యస్వీ సురేందర్ రెడ్డి, యాదిరెడ్డి, ఆకుల బాబు, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, ఆలయ కమిటీ సభ్యులు చింతా మల్లేష్, చింతా సత్తయ్య, గణేష్, భిక్షపతి, సంతు, తరుణ్, సాయి, పవన్, కిట్టు, బాబు అర్చకులు ఫణి, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ గన్ మెన్

# తూపాకితో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం



**మొదటిపేజీ తరువాయి...** రెండు సంవత్సరాల క్రితం బెట్టింగ్ యాప్‌లు/గేమింగ్ యాప్‌లలో భారీ మొత్తంలో నగదు కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అప్పుల కారణంగా అతడికి అతి తక్కువ వేతనం అందుతుందన్నారు. దాదాపు 3 నెలల క్రితం అతను కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఇంటి నుండి వెళ్లిపోయాడు. అప్పుడు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదైందైనట్లు చెప్పారు. కృష్ణచైతన్య విధుల్లో బాగానే ఉండేవాడని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ ఆధాలత్



హయత్ నగర్, మేజర్ న్యూస్ : కేసులు సత్వరా పరిష్కారానికి లోక్ ఆదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని రాజీ మార్గం రాజ మార్గమని హయత్ నగర్ న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి సల్మా ఫాతిమా, అదనపు న్యాయమూర్తి ఫార్హాన్ బేగం పేర్కొన్నారు. ఆదివారం జరిగిన లోక్ ఆదాలత్ లో మొత్తం 4699 కేసులు పరిష్కరించినట్లు వారు తెలిపారు. ఇందులో 2013 లో ధాకలయిన సివిల్ కేసు 12 ఏండ్ల సుధీర్ఘ విచారణ జరిగిన ఈ కేసు ప్రధాన న్యాయమూర్తి సల్మా ఫాతిమా చొరవతో నేటి లోక్ అదాలత్ లో రాజీ ధ్వారా పరిష్కరింపబడింది. ఈ కేసులో ఇరువురు కక్షిదారులు వయోవృద్దులు కావటం విశేషం, ఈ కేసులో ఇరువురు కక్షిదారులు, సతీష్, వెంకట గిరి ప్రసాద్ వాది తరుపున న్యాయవాదులు , డీకొండ రవీందర్, రమణా రావు, బోరంచు విజయ్ కుమార్ ప్రతివాది తరుపున న్యాయవాదులు, ప్రధాన న్యాయమూర్తి సల్మా ఫాతిమా, అదనపు న్యాయమూర్తి ఫార్హాన్ బేగం చొరవకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత న్యాయమూర్తి గొట్టే రవీందర్, ప్రధాన న్యాయమూర్తి సల్మా ఫాతిమా, అదనపు న్యాయ మూర్తి ఫార్హాన్ బేగం, వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి వనస్థలిపురం, సిఐ మహేష్ గౌడ్, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ సీఐ వి అశోక్ రెడ్డి, ఏపిపి లావణ్య కుమార్, లోక్ ఆధాలాత్ బెంచ్ మెంబర్స్ జానమ్మ, భార్గవి, శృతి, బాల నాగేశ్వర్ రావు, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు సత్యనారాయణ, శివ, హయత్ నగర్ న్యాయవాద సంఘం అధ్యక్షులు మోడెం ప్రభాకర్, ఉపాధ్యక్షుడు మేకల సతీష్,ప్రధాన కార్యదర్శి అనుముల రామ్మోహన్, బండి నరేష్, సంయుక్త కార్యదర్శి బాడీగా అంజయ్య గౌడ్, మహిళా ప్రతినిధి చెరుకు సుమలత, కోశాధికారి తోరుపునూరి ఈశ్వర్ గౌడ్, గ్రంధాలయ కార్యదర్శి డాక్టర్ ఈసారపు సైదులు గౌడ్, క్రీడలు మరియూ సాంస్కృతిక కార్యదర్శి సోమపంగు రాజేష్, కార్యనిర్వాహక సభ్యులు వి. శృతి, బి. మేఘన, కె. గోపి శంకర్, వి. సాయి కృష్ణ, జయసుధ దేవి, పద్మ, సాంబ శివుడు పాల్గొన్నారు.

# ఏసిపి విష్ణుమూర్తి మరణం తీరని లోటు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : ఇటీవల మృతి చెందిన ఏసిపి విష్ణుమూర్తి మరణం తీరని లోటని తెలంగాణ రాష్ట్ర కార్మికల్స్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. లతా రాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విష్ణుమూర్తి సంస్కరణ సభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విష్ణుమూర్తి పోలీస్ శాఖలో ఉన్నతాధికారిగా అనేక సేవలు అందించారని కొనియాడారు. పోలీస్ అధికారులు ఆయన అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.
ఈ సందర్భంగా విష్ణుమూర్తి కుటుంబ సభ్యులకు తమ ప్రగడ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సినీనటుడు గగన్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనస్థలిపురం ఫేజ్ - 4 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సావనీర్ బుక్‌లెట్ ఆవిష్కరణ

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి ఈటెల రాజేందర్ ▶▶ ఈటెల ఆయురారోగ్యాలతో ఉండాలంటు తులాభారం నిర్వహించిన కాలనీ వాసులు

▶▶ పరస్పర సహకారం - సంకల్పంతో కాలనీని అభివృద్ధి చేసుకున్న ఫేజ్ - 4 వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడిన ఎంపి ఈటెల రాజేందర్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ ఫేజ్ - 4 హౌజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన సావనీర్ బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమం కాలనీ గ్రౌండ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి శ్రీధర్‌రావు, పలువురు కార్పోరేటర్‌లు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో సావనీర్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ ల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రభుత్వాలు కూడా చేయలని పనిని సంఘటిత శక్తిగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కాలనీ వాసుల పరస్పర సహకారం - సంఘటతంగా ఉంటు కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం చాలా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఫేజ్ - 4 కాలనీ వెల్పేర్ అసోసియేషన్ సంకల్పానికి నా సహకారం తప్పకుండా ఉంటుందని, కాలనీ వాసుల కోరిక మేరకు ఫేజ్ - 4 గ్రౌండ్‌లో బోరు వేయించడంతో పాటు టాయ్‌లెట్స్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. నన్ను ఎన్నుకున్న ప్రజల నమ్మకానికి అనుగుణంగా నేను పని చేస్తానని ఈ సందర్భంగా ఈటెల తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, పవన్, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిజెపి నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, పోచంపల్లి గిరిధర్, బిఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, ఫేజ్ -4 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి శ్రీధర్‌రావు, ట్రెజరర్ కోటేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి, వైస్ ప్రసిడెంట్ సూర్యనారాయణరెడ్డి, సాంబశివరావు, మధుకర్‌గౌడ్, గోవిందరాజులు, భాస్కర్‌రావు, సత్యనారాయణ, ఎస్.ఎస్. రామారావు, శ్రీనివాస్‌రావు, ఎఫ్‌సిఐ కాలనీ అధ్యక్షులు ఆదినర్సింహ్మారావు, హుడా కాలనీ అధ్యక్షులు జి.ఆనంద్‌రాజ్, శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షుడు మదుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి : కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట మహిళా భవన్ లో జెఎస్ఎస్ రంగారెడ్డి జిల్లా స్వప్న రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కోర్సును చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తే, కుటుంబం గౌరవప్రదంగా ఉండటమే కాక, సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు, యువతులు ఈ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో వృత్తి విద్యా కోర్సులు స్వయం ఉపాధికి ముఖ్యంగా దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి మహిళ తన కాళ్లపై నిలబడాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ ప్రతినిధులు, స్థానిక మహిళా సంఘాల నాయకురాళ్లు,నిరుద్యోగ యువతులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్: గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్‌లో గో హెల్త్ క్లినిక్స్ మరియు ఎన్ఆర్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం,కంటి వైద్య శిబిరాన్ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో, కార్పొరేట్ వైద్య సంస్థలు తమ సామాజిక బాధ్యత గుర్తించి, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తరచుగా ఇలాంటి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ప్రత్యేకంగా కంటి ఆరోగ్య పరీక్షలు, సాధారణ వ్యాధుల స్క్రీనింగ్, ఉచిత మందుల పంపిణీ వంటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఇలాంటి శిబి రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనంగా, యువత, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు కూడా సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయ కులు, పార్టీ కార్యకర్తలు, అపార్ట్మెంట్ సభ్యులు, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం.ఎ.టి లో ఘనంగా స్మారకోపన్యాసం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ హోమియోపతి వైద్యుడు డా. భరత్ రెడ్డి స్మారకోపన్యాసం ఆదివారం సాయంత్రం హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎమ్ఏటి) ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ , జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె .గోపాలకృష్ణ స్వాహతోపన్యాసం చేస్తూ డా.భరత్ రెడ్డి హోమియోపతి వైద్యుడుగా ఉత్తమమైన సేవలు అందించారని , హోమియోపతి ఆదరణకు , ప్రాభవానికి కృషిచేసిన ప్రముఖుల్లో ఒకరని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి డా.జి దుర్గాప్రసాద్ రావు, అసోసియేషన్ లో నిర్వహించే వివిధ కార్యక్రమాలు , వైద్య సేవలను వివరించారు.ఈసందర్భంగా భోనగిరి కి చెందిన సీనియర్ హోమియో వైద్యుడు డా. కె. రఘుపతి రెడ్డి ,హోమియోపతి వైద్యం లో పైల్స్ , ఫిషర్స్ , ఫిస్టులా కు చికిత్స అనే అంశం పై ప్రసంగించారు. అనంతరం హంస హోమియోపతి వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బోయిని కావ్య , ఫిఫ్టీ మిలెసిమల్ పొటెన్సీ, హోమియోపతిక్ థెరప్యూటిక్స్ పై మాట్లాడారు. తర్వాత హెచ్.ఎం.ఎ.టి తరపున రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హోమియోపతి వైద్యం ద్వారా సేవలందిస్తున్న వైద్యులకు సన్మాన పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, ఉపాధ్యక్షుడు డా. మధు వారణాశి , టెక్నికల్ అడ్వైజర్ డా. సి.వి స్వామి , డా వేణుగోపాల్ గౌరి , డా గౌతమ్ రాళ్లబండి, హోమియో ప్రాక్టీషనర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ, శ్రీరామ్ నగర్ బి%-%బ్లాక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ నీరజ ఫెర్టిలిటీ హాస్పిటల్ ను శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, డాక్టర్లు నీరజ, కిరణ్, నాయకులు చాంద్ పాషా, అనిల్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, పవన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :

# ఘనంగా నేరేడ్ మెట్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గురువులకు పాదాభివందనం చేసిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్








మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ జిల్లా పరిషత్ హైస్కూల్ (1986-1987 పదవ తరగతి బ్యాచ్) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ముందుగా తనకు చదువు నేర్పిన గురువులు రాజశేఖర్, కృష్ణలకు పాదాభివందనం చేసి,వారి ఆశీస్సు లు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు అంద రూ ఒక చోట కలుసుకుని ఆప్యాయంగా పలుకరించుకుని,తమ కుటుంబ సభ్యులు వివరాలు, యోగక్షేమాలను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాలలో చదువుకున్న ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తుంచుకుని, ఇన్నేళ్ళ తరువాత కూడా తమను కలుసుకుని చిరసత్కారం చేయడం మరుపురాని అనుభూతిని మిగి ల్చిందన్నారు. ఈ సందర్భంగా ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వారంతా సర దాగా గడిపారు. ఈ కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల మధ్య స్నేహ బంధాలను మరింత బలోపేతం చేశాయి. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు ఈ కార్యక్రమానికి రావడం తనకు చాలా సంతోషంగా ఉంద న్నారు. తన చిన్న నాటి మిత్రులను కలుసు కోవడం, ఆనాటి ఆరోజులు కళ్ళ ముందు కదలాడుతున్నాయంటూ బాల్యస్మృతు లను నెమరు వేసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ రంగంలో నాణ్య మైన విద్యను అందిస్తున్నాయని తెలి పారు. ఈ రోజు ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసినా అందులో అనేక మంది ఉద్యోగులు ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే కనిపిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వందలాది మంది విద్యార్థులు ఇప్పుడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉన్నారు. పూర్వ విద్యార్థులుగా మనం, మన పాఠశాల అభి వృద్ధికి సహాయ సహకారాలు అందించడం ద్వారా, రాబోయే తరాలకు మరింత మెరు గైన విద్యను అందించిన వారమవుతామ న్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు పూర్వ విద్యార్థుల మధ్య స్నేహ బంధాలను పునరుద్ధరించ డానికి, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి ఉత్తమ అవకాశాన్ని కల్పిస్తాయని ఆమె అన్నారు. ఈ సమ్మే%×%ళ నంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొ ని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహా యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# స్వయం ఉపాధితో మహిళలు ఉన్నతులుగా ఎదగాలి

## నవశక్తి డిజిటల్ మహిళా బజార్ ప్రారంభోత్సవంలో చింతల రవికుమార్





వనస్థలిపురం, మేజర్ న్యూస్ః మారు తున్న సమా జానికి అను గుణంగా నేటి సమాజంలో మహి ళలు అన్ని రం గాలలో రాణి స్తున్నా రని అందులో భాగం గానే నవశక్తి డిజిటల్ మహిళా బజార్ నిర్వాహకులు కాలనీల వాసులకు కావాల్సిన అన్ని రకాల వస్తువులను ఒకే చోట అందించాలనే సంకల్పంతో ముందుకు రావడం హర్షణీయమని బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ అన్నారు. వనస్థలిపురంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన నవశక్తి డిజిటల్ మహళా బజార్ ను చింతల రవికుమార్ ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి అక్కడ ఉన్న ఉత్పత్తుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి కావాల్సిన అన్ని రకాల వస్తువులను ఒకే చోట అందించాలన్న మహిళా బజార్ నిర్వాహకుల సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, హుడా కాలనీ వనస్థలిపురం అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, నవశక్తి డిజిటల్ మహిళా బజార్ అధ్యక్షురాలు నవకోట అర్చన, సెక్రటరీ చంద్రలక్ష్మి పలివెల, ట్రెజరర్ తులసి, గ్రోత్ ఆఫీసర్ నందిని, ట్రైనింగ్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటా : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

## మయూరి నగర్ సమస్యలపై కాలనీ వాసులతో కార్పొరేటర్ ఉప్పలపాటి సమీక్ష సమావేశం





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. దశలవారిగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి, కాలనీలో చక్కటి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, డివిజన్ పరిధిలోని ప్రజలు ఏమైనా సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కే. రామరాజు, మయూరి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు హరికృష్ణ, కిషోర్, ప్రవీణ్ రెడ్డి, జంగీర్, సోమేశ్వర్ రెడ్డి, రమణ రెడ్డి, నాగరాజు, గోపాల్ రెడ్డి, వేణు, చిరంజీవి రాజు, వినోద్, భాష, వెంకట్రామి రెడ్డి, విష్ణు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి ప్రతిరోజు వ్యాయామాలు చేయాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆరోగ్యానికి ప్రతిరోజు వ్యాయామాలు చేయటం చాలా అవసరమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ లోని బౌరంపేట్ లోని సింహపురి కాలనీ డీపీఎస్ స్కూల్ మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన బార్బెల్ క్లబ్ జిమ్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పద్దతులను అనుసరిస్తూ రోజులో కొద్ది సమయం వ్యాయామాలకు కేటాయిస్తే ఆరోగ్యంగా జీవనం సాగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ జిమ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ మాజీ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఈసీఐఎల్ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డి అన్నారు. సంచలన డ్యాన్ ఆఫ్ స్కూల్, సంస్కార భారతి సంయుక్త ఆధ్వర్యంలో బాలోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కార్యక్రమాన్ని హంపి థియేటర్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈసీఐఎల్ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డి పాల్గొని సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మ కళ్యాణ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ విలక్షయమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు , కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు గాయత్రి సంగీత నిలయం వ్యవస్థాపకులు రజనీ వాచస్పతి నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం వ్యవస్థాపకులు అడపా భరణి శిష్య బృందం ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో ఎం.బి.సత్యకుమా, డాక్టర్ సంగిశెట్టి సత్యనారాయణ శ్రీవల్లి శర్మ తదితరు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని తాళ్ల బస్తీ లో నిర్వాహకులు రావూరి శ్రీజ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దోస్తీ స్పోర్ట్ దోశ టిపిన్ సెంటర్ ను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# అభివృద్ధే మా ఎజెండా :ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్

## వెంగళరావునగర్ కాలనీ క్యాలెండర్ ఆవిష్కరణ





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: అభివృద్ధే తమ ఎజెండా అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వెంగళరావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అసోసియేషన్ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా ఎన్నికల్లో మీ ముందుకు వచ్చాను, నాపై ఎంతో నమ్మకంతో మీరు నన్ను ఆశీర్వదించి గెలిపించారు. అంతేగాక, మీలో ఒకడిగా, మీ అన్నగా, మీ తమ్ముడిగా, మీ అన్న కొడుకుగా నన్ను దీవించి ఎమ్మెల్యేను చేశారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడతా అని అన్నారు. ఇప్పటికే వెంగళరావునగర్ కాలనీ అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వీటితో అభివృద్ధి పనులు చేయించడమేగాక, మున్ముందు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. మొత్తం నియోజకవర్గం అభివృద్ధి పనులకోసం 200 కోట్ల రూపాయలు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. దీంతో నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా వెంగళరావునగర్ కాలనీలో సీవరేజీ పనులు కూడా త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. వీటితోపాటు పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా నవీన్ యాదవ్ కుటుంబం కుల మతాలకు అతీతంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమై సేవలందిస్తోందన్నారు. ప్రజాసేవ అనేది వారికి పదవి వచ్చిన తర్వాత మొదలైనది కాదని, అది వారి కుటుంబ వారసత్వమని తెలిపారు. కాగా, ప్రజలకోసం పనిచేసే నాయకుడిగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన నవీన్ యాదవ్ వెంగళరావునగర్ కాలనీకి సంబంధించి కొన్ని అభివృద్ధి పనులపై శ్రద్ధ తీసుకుని పూర్తి చేయిస్తారని కాలనీ వాసులు ఎదురు చూస్తున్నారన్నారు. అందులో ముఖ్యంగా అయ్యప్పగ్రౌండ్‌లో నిర్మాణ దశలోనే ఆగిపోయిన కమ్యూనిటీ హాలు భవనాన్ని పూర్తి చేయించడంతోపాటు కాలనీ అవసరాల కోసం హౌసింగ్ బోర్డు ఓపెన్ ల్యాండ్‌ను కాలనీ అసోసియేషన్‌కు కేటాయించాలని కోరారు. ఈ రెండు సమస్యలు పరిష్కారమైతే తమ కాలనీ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ చీఫ్ అడ్వయిజర్ దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఇంతకాలానికి ప్రజలకోసం పనిచేసే యువనాయకుడు ఎమ్మెల్యేగా గెలవడం చాలా సంతోషకరమన్నారు. ఈ విషయంలో నియోజకవర్గ ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అదేక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నేతృత్వంలో పారదర్శకమైన, స్వచ్ఛమైన పాలన కొనసాగుతుందని ఇది శుభ పరిణామమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, ప్రజల గుండెల్లో నిలిచే ప్రజా ప్రతినిధిగా నవీన్ యాదవ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి పూదోట శౌరిరాజు, ఉపాధ్యక్షులు పీహెచ్‌ఎన్ ప్రసాద్, అర్జున్, జి.రాజశేఖర్, కోశాధికారి వివి సునీత, సంయుక్త కార్యదర్శి డి.ధనుంజయరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉదయ్ భాస్కర్‌తోపాటు కె.రాజశేఖర్, ముత్తయ్య, రామారావు, బుచ్చిరెడ్డి, ఎంబీఆర్ ప్రసాద్, సీహెచ్.శ్రీనివాస్, చారి, తిరుమలేశ్, స్వరూప, బాలమణి, మాధవి, సోమ, శివకుమార్, ఎ.శ్రీనివాస్, నటరాజ్, శరత్, వినయ్, సంతోష్, పంపాపతిరెడ్డి, ఉమాశంకర్, శ్రీనివాస్, ప్రభాకర్, బాలకృష్ణ, దయా, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాజుల రామారంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి



## ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి...

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని, గాజుల రామారం తదితర ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు కృషి చేయాలని కోరుతూ కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గం సభ్యుడు ఈటెల రాజేందర్ ను స్వగృహంలో కలిసి కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన అభివృద్ధి పనులు కూడా ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ సభ్యుడిగా సహకారం అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న గాజులరామారం గ్రామ సర్వే నంబర్ 307 సుమారు 317 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్లకుండా పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూములను చెరబట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, అందుకు కేంద్రప్రభుత్వం పరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్ త్వరలోనే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎంపీ నిధులను కేటాయించడం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

# అధికారమే పీవీ రావ్ అంతిమ లక్ష్యం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అణగారిన వర్గాలు రాజకీయ అధికారాన్ని సాధించినప్పుడే బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి దారిలో నడిచిన మల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు మన్యశ్రీ పి వి రావ్ కి నిజమైన నివాళి అని పి వి రావ్ శిష్యుడు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. ఈ రోజు సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రాంతంలోనీ గాస్ మండి లో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ నిర్వహించిన పీవీ రావ్ 21వ వర్ధంతి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకృష్ణ మాట్లాడుతూ మానవత వాదిగా అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ అప్ ఇండియా లో విద్యార్థి సంఘం అధ్యక్షుడు గా, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గా బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే మార్గం లో అణగారిన వర్గాల ప్రజల ఐక్యత ఆత్మ గౌరవం కావాలని చివరి శ్వాస వరకు ఏ అగ్రకులాల పార్టీ ల వద్ద మోకరిల్లకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేసి అమరుడు అయ్యారని శ్రీకృష్ణ అవేదన వ్యక్తం చేశారు. ఆయన లేక పోవడం వల్ల నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాలలకు విద్య ఉద్యోగ రంగంలో వర్గీకరణ పేరుతో తీవ్రమైన అన్యాయం జరిగిందని వివరించారు. మాలల శ్రమ, అంకిత భావం లేకుండా ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి రాదని కానీ కొంత మంది తమ ఆర్థిక లాభాల కోసం మాత్రమే పాలక పార్టీల వద్ద కులాన్ని అమ్ముకోవడం వల్ల నేడు మాలలు అన్ని విధాలుగా నష్ట పోయారని అన్నారు. ఇప్పుడైనా మాల సంఘాల నాయకులు తమ పద్ధతి నీ మార్చుకొని తెలంగాణ లో మాలలు తక్కువ చేసి చూపించి వర్గీకరణ పేరుతో మాలల ను మోసం చేసిన పార్టీలకు రాజకీయ గుణపాఠం చెప్పాలని అందుకు హైద్రాబాద్ లో ఉన్న అన్ని బస్తీలు కాలనీలు, ఉద్యోగులు, రిటైర్డ్ అధికారులు, నిరుద్యోగుల, కార్మికులను కలుపుకొని మరో వర్గీకరణ వ్యతిరేక పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు గ్రేటర్ హైదరాబాద్ ఆధ్యక్షుడు ఎల్ గిరిజా శంకర్, ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, రెజిమెంటల్ అధ్యక్షుడు సురేష్ కుమార్, అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నే శ్రీధర్ ,బోయిన్ పల్లి నాయకులు తదితరులు పాల్గొనీ పి వి రావ్ గారి కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# 'తైక్వాండో' ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : త్వైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని త్వైక్వాండో ఛాంపియన్ డాక్టర్ కవిత అన్నారు. 4వ ఇంటర్ తైక్వాండో సబ్ జూనియర్ 2025-రామాంతపూర్ లోని శ్రీనివాసపురంలో ఘనంగా జరిగాయి.గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మార్షల్ ఆర్ట్స్ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. బాలల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడలు దోహద పడతాయన్నారు. 100మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు.విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్‌ప్రదానం చేసారు.మేనేజర్ శ్రీకాంత్, ఉమామహేశ్వరి, గజేందర్, ఖలీల్-కోచెస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్బరీ వెల్ఫేర్ సొసైటీలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఉచిత వైద్యశిబిరం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: అక్బరీ వెల్ఫేర్ సొసైటీ భాగస్వామ్యంతో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బోరబండలోని అక్బరీ వెల్ఫేర్ సొసైటీ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలోకార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్యులు పాల్గొని.. పరిసర ప్రాంత వాసులకు సమగ్రంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరిగింది. ముఖ్యంగా ముందస్తు ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి వ్యాధులు,గుండె సంబంధిత సమస్యలను నివారించడమే లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహించారు. 45 ఏళ్లు దాటిన వారందరికీ ఎత్తు, బరువు, శరీర ఉష్ణోగ్రత, పల్స్ రేటు, ఎస్‌పీఓ2 (ఆక్సిజన్ శాచ్యురేషన్), రక్తపోటు,ర్యాండమ్ బ్లడ్ షుగర్, హెమోగ్లోబిన్ పరీక్ష, హెచ్‌బీఏ1సీ తదితర పరీక్షలు చేశారు. ఈ పరీక్షలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లు గుర్తించినా, వైద్యులు లక్షనాలు గమనించినా వారికి ఈసీజీ, 2డి ఎకో లాంటి పరీక్షలను చేశారు. దీంతోపాటు ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన నిపుణులైన కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తల్మాలజీ వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

## గీతంను సందర్శించిన ట్రిపుల్ ఐడీ హైదరాబాద్ మేనేజింగ్ కమిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ), హైదరాబాదు ప్రాంతీయ చాప్టర్ యొక్క మేనేజింగ్ కమిటీ సభ్యులు అధికారక సందర్శనలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను ఇటీవల సందర్శించారు.సందర్శనలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ విద్యా వ్యవస్థ, అక్కడి స్థితిగతులు, కీలకమైన మౌలిక సదుపాయాలను కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ వర్క్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, కమిటీ సభ్యులు అక్కడున్న విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఆవిష్కరణ, డిజైన్ సున్నితత్వం, విద్యాపరమైన కఠోరతను ప్రతిబింబించే విద్యా ప్రాజెక్టుల ప్రత్యేక ప్రదర్శనను కూడా కమిటీ సభ్యులు వీక్షించారు. ట్రిపుల్ ఐడీ ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్. బందన్ కుమార్ మిశ్రా ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ విద్యలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడంతో పాటు ట్రిపుల్ ఐడీ హైదరాబాదు చాప్టర్ సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అర్థవంతమైన విద్య, వృత్తిపరమైన సహకారాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధ రాయ్ సమన్వయం చేశారు.

# వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది

## - సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది అని, ఇందుకు ఉద్యోగులు పారదర్శకతతో సేవలను అందించాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యంలో బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకులు కోఠి లో ఘనంగా జరిగాయి. జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా రిటైర్డ్ ఎండి %డ% సిఈఓ ఎం.వి.రావు మాట్లాడుతూ 1911లో సర్ సోరాబ్జీ పోచ్ ఖానావాలా స్థాపించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్నదని, అయినా మొక్కవోని దీక్షతో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని బ్యాంక్ కార్యకలాపాలను విస్తరించుకుంటూ పురోగాభివృద్ధి సాధించడంతో పాటు దేశ అభివృద్దిలో సైతం కీలక పాత్రను పోషిస్తున్నదన్నారు. ప్రస్తుతం మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ సైతం మార్పులతో ముందుకు సాగాలని సూచించారు. వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారో ఎప్పటికప్పుడు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పారదర్శకత, బాధ్యతయుత జవాబుదారితనంతో కూడిన సేవలను అందించాలని సూచించారు. ఇది బ్యాంక్ పురోగాభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా ఉద్యోగులకు సైతం వ్యక్తిగత జీవితానికి ఎంతో ఉపయోగపడుతాయని ఎం.వి.రావు తెలిపారు. హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ జోనల్ పరిధిలో రూ.50 వేల కోట్ల లావాదేవీలను లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఈ గమ్యాన్ని అతిత్వరలో అందుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంక్ 115 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 15 నుంచి వివిధ సేవ కార్యక్రమాలు "గ్రో ఏ ప్లాంట్ - సేవ్ ది ప్లానెట్ " నినాదంతో నాగోల్ బండ్లగూడ సహభావన టౌన్ షిప్ లో మరియు జిఎస్ఐ లో 115 మొక్కలను నాటామని, నాగోల్ లో స్టే ఫిట్ - స్టే హెల్తీ వాక్తన్ నిర్వహించామని, స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్ హై స్కూల్ లో స్వచ్ఛ భారత్, స్వస్థ భారత్ పేరుతో శ్రమదానం నిర్వహించామని, సేవాహి సంకల్ప్ అనే పేరుతో హయత్ నగర్ హెల్ప్ ఫర్ గుడ్ అనాథ ఆశ్రమంలో సిఎస్ఆర్ ద్వారా ఫ్రిడ్జ్, రైస్ బాగ్స్, వాటర్ డిస్పెన్సర్ లను దానం చేశామని, సైదాబాద్, ప్రిన్స్ టాన్ హై స్కూల్ లో క్విజ్ పోటీఏర్పాటు చేసి గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశామని అలాగే జోనల్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురుని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా బ్యాంక్ వివిధ విభాగాలలోని ఉత్తమ వినియోగదారులతో పాటు బ్యాంక్ ఉన్నతికి కృషి చేసిన పలువురు రిటైర్డ్ అధికారులను, ఈ ఆర్ధిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన వివిధ శాఖల అధికారులను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన పలువురికి బహుమతులను అందజేశారు.

# కాంగ్రెస్ హయాంలోనే క్రీడలకు అధిక ప్రాధాన్యత : ఆదం సంతోష్‌కుమార్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. చిలకలగూడా జీహెచ్ఎంసి పార్కులో షటిల్ బాడ్మింటన్ కోర్టులను ఆయన ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని నగరానికి తీసుకువచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి క్రీడావసతులు, సౌకర్యాలను కల్పించేందుకు, వర్ధమాన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు, కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో క్రీడామైదానల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 70 ఏళ్ల వయోవృద్ధులు మొదలుకొని చిన్నారులు, యువత, విద్యార్థులు, మహిళలు గత కొన్నేళ్లుగా చిలకలగూడా పార్కులో షటిల్ బాడ్మింటన్ ఆడుతుండగా, కొంతమంది ఓర్వలేనితనంతో అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం తగదన్నారు. కొంతమంది వ్యక్తులు గత ఏడాది కాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విన్నవించుకున్న వెంటనే స్పందించి, అధికారులతో చర్చించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, రెండు షటిల్ బాడ్మింటన్ కోర్టులను అందుబాటులోకి తెఇచ్చన ఆదం సంతోష్ కుమార్‌ను స్థానిక ప్రజలతో పాటు చిలకలగూడ పార్కు



వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు బాలరాజు, అనిల్‌బెన్‌హర్, రాజీవ్, చంద్రశేఖర్, రాంబాబు, కాంగ్రెస్‌నాయకులు, క్రీడాకారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి అభివృద్ధి వారధి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇంటింటికి సంక్షేమాన్ని అందించిన రథసారథి, పేద ప్రజల అభివృద్ధికి వారధి, నిరుపేదలపాలిటి పెన్నిధి, విద్యా బంధువు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఆదివారం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన మహోత్సవం సందర్భంగా ప్రగతి నగర్ వైఎస్ఆర్ విగ్రహమునందు రామకృష్ణారెడ్డి (ఆర్ కే), ఏవీ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఆరే శ్యామల రెడ్డి, కారుమూరి వెంకట్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి అతిథులుగా పాల్గొని వైఎస్ఆర్ విగ్రహముకు పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 'ధనుర్మాస' సాంస్కృతిక సందడి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో ధనుర్మాస సంగీత నృత్య మహోత్సవాలు నిర్వహించారు. డా.బాలిరెడ్డి పృథ్వీరాజ్ సినీనటుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మెడికల్ రిక్రూట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ కే.శశిశ్రీ, అనుప్రసాద్(హెల్త్ ,ఫిట్‌నెస్ మోటివేటర్),నిక్సాన్ మాస్టర్(కొరియోగ్రాఫర్),మిమిక్రీరమేశ్ అతిథులుగా పాల్గొన్నారు. విజయమాధవి కిశోర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, విధిసాయిజా నృత్యగురువు ఈ వేడుకను నిర్వహించారు. వేణుగోపాల్, నరేశ్,నాగేశ్,, ఎం.కిరణ్మయి,జి.శ్రీలత,అస్మిత.కే, శిరీషా. పి,శివకుమార్. కే,కుసుమ -నృత్యగురువులు పాల్గొన్నారు.వీరిని సంస్థ సత్కరించింది. వీరి శిష్యబృందం చేసిన నృత్యసందడి సమ్మోహనంగా సాగింది!!

# 'సుస్వర'సుగుణ కళాభారతి!!

# గాయని రామలక్ష్మికి సత్కారం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 2025కి వీడ్కోలు పలుకుతూ 2026కు స్వాగతం పలుకుతూ గాయనీ గాయకులు గానసభలో సందడి చేసారు.సుస్వర సుగుణ కళాభారతి , డా.రవిమన్యు ఆర్ట్స్ స్వచ్ఛంధ సేవా సాంస్కృతిక సంస్థ-నిర్వహణలో సినీసంగీత విభావరి త్యాగరాయగానసభలో నిర్వహించింది. అమరగాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలు జరిగాయి.శశిరేఖ,శ్రీరాణి,స్వర్ణమంగళంపల్లి,డా.వరలక్ష్మి, -గాయనీ గాయకులు పాటలను ఆలపించారు.స్వరమాలక్ష్మి రామలక్ష్మి గాయనికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఏ.శ్రీసత్యమణిరత్నగీతిక,శాన్వీఠాగూర్‌ల నాట్యప్రదర్శన అలరించింది.మహానటి సావిత్రి పాటకు నృత్యం చేసారు. 'వంశీ'రామరాజు,మల్లెపూల వెంకటరమణ, దైవజ్ఞశర్మ,వైఎస్ రామకృష్ణ -ఎన్.లలిత,నాగేందర్,ఎం.రమేశ్‌బాబులు అతిథులుగా పాల్గొన్నారు.అభినయ సరస్వతి బి.సరోజాదేవి, గానగంధర్వులు ఘంటసాలలను అతిథులు కీర్తించారు.తులసీరాం యాంకరింగ్ చేసారు.

# 'భక్తప్రహ్లాద' పద్యనాటక ప్రదర్శన !!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణప్రభుత్వం చలన చిత్ర అభివృద్ధిసంస్థ ఎఫ్‌డీసీ సౌజన్యంతో భక్తప్రహ్లాద- పద్యనాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆదివారం కార్మికనగర్(బోరబండ) ఓంనగర్ సీతారామాంజనేయ దేవస్థానంలో రామకోటి నాటక సంస్థ(కేపీహెచ్‌బీకాలనీ)వారిచే భక్తప్రహ్లాద -భక్తిరస పౌరాణిక పద్యనాటక ప్రదర్శన నిర్వహించారు. హిరణ్యకశివుడుగా యం.అర్జునరావు నటించారు.. బీఎల్‌రాం, యం.శ్రీనివాస్,ఏడుకొండలు, బి.నారాయణస్వామి, చక్రవర్తి, గురునాథాచారి, పొన్నాడ ఆంజనేయులు, యస్‌జిచారి సురభివెంగమాంబ -నటీనటులు.భాస్కర్, అనిల్, పరమేశ్వర్-సాంకేతిక వర్గం. యం.అర్జున్‌రావు దర్శకత్వం వహించారు. సమ్మోహనంగా సాగిన ఈ నాటకం గొప్ప సందేశాన్ని ఇచ్చింది!!.

# రెండు నవలలు...ఓ పరిచయం..బుక్‌ఫెయిర్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః సాహిత్యంలోకి యువత వచ్చేసింది. రైటర్స్,పబ్లిషర్స్ ..ఇలా అన్నింటా యువత దూసుకుపోతుంది. బీటెక్ ,ఐటీ ప్రొఫెషినల్స్ కలం పడ్తున్నారు. నెట్ ఇంటింత పాపులర్ అయి పుస్తకాలు తీస్తు కొత్త సాహిత్యచరిత్రకు పునాదులు వేస్తున్నారు!ఓ ఇద్దరు యువకులు రాసిన నవలలు బుక్‌ఫెయిర్‌లో సందడి చేస్తున్నాయి...వివరాలు ఇలా..!!

1.'ఏ లైఫ్..ఏ లవ్..ఏ జర్నీ! '– నవతేజ్ కుమార్

"ఏ లైఫ్ , ఏ లవ్, ఏ జర్నీ"....నవలను నవతేజ్‌కుమార్ రాసారు.

నవ తేజ్ కుమార్ బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదివాడు.ఇంగ్లీషు లోనవల రాసాడు. ఐటీ ఇండస్ట్రీలో ఉన్న మహిళలు కోటి ఆశలతో ఉంటారనేది నిజం. ఊహల ప్రపంచం నుండి పెళ్ళి అనే బ్రతుకు చట్రంలోకి రాగానే ఎలా వారి జీవితాలు పరిమితం అవుతాయో ఈ నవలలో చిత్రించాడు రచయిత. సమాజం కట్టుబాట్లు ,సంప్రదాయాల చట్రంలోకి కలలు ఒదిగిపోవడం కన్పిస్తుందన్నారు. ఐటీ ఉద్యోగం చేస్తున్నపుపడు రెక్కలు తొడిగిన స్వేచ్ఛ హద్దులుదాటి ఆనందాల వెల్లువలో తడిసి పోతుందని అన్నారు.ఈ స్వేచ్ఛకు పరిమితులు ఉంటాయని ఐటీలో పనిచేస్తున్న అమ్మాయిలే కాదు అబ్బాయిలుకూడా బాధ్యతాయుతంగా విలువలతో జీవించాల్సిన అవసరం ఉందన్నారు.

2.'తనే నా ప్రేమకు చిరునామా! '–లౌషిక్ తేజా

'తనే నా ప్రేమకు చిరునామా'నవలను లౌషిక్ తేజా బీటెక్ ఫైనల్ ఇయర్ స్టుడెంట్ రాసాడు. ఫ్యామిలీ సెంటిమెంట్ ఈ నవలలో ఎక్కువగా ఉంటుందని తెలిపాడు. గుండ్లవల్లేరులో బీటెక్ చదువుతున్నారు తేజా.

కాలేజీ ఈవెంట్స్‌లో చురుకుగా పాల్గొనడం ఈవెంట్స్ నిర్వహించడం, స్పీచ్ స్క్రిప్ట్ రాయడం జరిగిందన్నారు. విభిన్న మనస్తత్వాలు ఉన్న స్నేహితుల మధ్య కాలేజీలో ఎలా సర్దుకుపోవాలో, ఎదగాలో నేర్చుకున్నానని ఆ అనుభవాలను తాను అక్షరీకరించడం జరిగిందన్నారు. బాధ్యతతో కూడిన ప్రేమ ఎలా ఉంటుందో నవలలో యువ ప్రేమికులచే చూపించడం జరిగిందన్నారు.జీవితంలో ప్రేమ ఒక భాగమే కానీ జీవితమే ప్రేమ కాదని, ప్రేమతో జీవితం అంతం కాదనే సత్యాన్ని యువత గ్రహించాలని కోరారు.తాను ఓ ఫీచర్ ఫిల్మ్‌కోసం రాసుకున్న స్క్రిప్స్‌ను బీటెక్‌లో తన సీనియర్ యశస్వి శ్రీసాయి



–చదివి, ఆమె తన సొంత పబ్లిషింగ్ హౌజ్ బ్లూ ఇంక్ హౌజ్ చెన్నై –ద్వారా ఈ నవలను ప్రచురించిందన్నారు. ఈ పుస్తకాలను అమ్మడం ద్వారా వచ్చే డబ్బును తన సీనియర్ కు అందివ్వడం తన బాధ్యతగా భావిస్తున్నానని అందుకే బుక్‌ఫెయిర్‌లో రూ.5వేలు చెల్లించి రైటర్స్ క్యాటగిరిలో తన పుస్తకాలను ప్రదర్శనకు ఉంచానని తెలిపారు.లవ్ ఐనా గాడ్ అయినా మనకు నమ్మకం ఇవ్వాలని ఆయన అన్నారు. సినిమా ఫీల్డ్‌కు వె ళ్లాలనే కోరిక ఉందని, మరిన్ని పుస్తకాలు తన కలం నుండి వచ్చే ప్లాన్ చేస్తున్నట్లు యువ రచయిత తెలిపారు. బీటెక్ చదివేందుకు ఎన్నో త్యాగాలు చేయాల్సి వచ్చిందన్నారు. ఎవరో చెబితే మనం మారం అని, మన మనసు చెబితేనే మనం మారతామని ఆయన తెలిపారు.బాల్యం,స్కూల్ జీవితంలో కుటుంబపరిధిలో ఉన్న వాళ్ళు ఫ్యామిలీ పై ఆసక్తి చూపుతూ చిన్న పరిధిలో ఉంటారని, ఉన్నత చదవులకోసం బైటికి వచ్చినప్పుడు జీవితమంటే తెలుస్తుందన్నారు.సాహిత్యం అలిసిన హృదయాన్ని సేదతీరుస్తూ జీవితంపై ధైర్యాన్ని,నమ్మకాన్ని ఇస్తుందన్నారు.జీవితాన్ని బాధ్యతగా తీసుకోవాలని, నిజమైన ప్రేమలో విలువలు ఉంటాయని తేజా పేర్కొన్నాడు.

బీటెక్ చదువుకునే సమయంలో జీవితం అంటే అర్థమయిందని రచయిత పేర్కొన్నారు. పాజిటివ్ దృక్పథంతోనే పడినా లేవాల్సిన అవసరాన్ని జీవితం పట్ల బాధ్యతను తాను తెలుసుకున్నానని రచయిత పేర్కొన్నారు.

# బాలానగర్ శోభన సెంటర్‌లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మించాలి

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డి వై ఎఫ్ ఐ) డిమాండ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన సెంటర్ ప్రాంతంలో పాదచారులకు రోడ్డు దాటేందుకు వీలుగా పుట్ వర్ బ్రిడ్జ్ ని నిర్మించాలని ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డి వై ఎఫ్ ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నే ప్రశాంత్, శ్రీనివాస్ నాయకులు చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్ ప్రాంతం ఈరోజు ప్రజలకు ఒక ప్రమాదకర కేంద్రంగా మారిందని, ప్రతి రోజు వందల మంది పాదాచారులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రాణాలను చేతిలో పెట్టుకుని రహదారి దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన తర్వాత ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో దిగుతున్న వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్ పై గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పాడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డి కొందరు గాయాల పాలవగా ఒక మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్ లో రోడ్డు




దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఎన్నో పర్యాయాలు జీహెచ్ఎంసీ అధికారికలుకు, ప్రజా ప్రతినిధులకు సమస్యను విన్నమించినా ఫలితంలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులను, వామపక్షాలను ఏకం చేసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే నర్సింగ్, బాలానగర్ మండల బాధ్యుడు రవీందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ నిర్మాణం చేపట్టక పోవటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రమాదాలు జరగకముందే ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్, పి శంకర్, సువర్ణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఆవిష్కరణలకు వేదికగా 'థింక్ ఏఐ-2025' అంతర్జాతీయ సదస్సు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో డిసెంబర్ 19 నుంచి 20 వరకు నిర్వహించిన మూడవ అంతర్జాతీయ ఏఐ సదస్సు 'థింక్ ఏఐ 2025' విజయవంతంగా ముగిసింది. "ఏఐ ఆధారిత సాంకేతికతల్లో తాజా ధోరణులు" అనే అంశంపై జరిగిన ఈ రెండు రోజుల సదస్సు, కృత్రిమ మేధస్సు భవిష్యత్ దిశపై లోతైన పరిశోధనా చర్చలకు వేదికగా నిలిచింది. అంతర్జాతీయ సహకారం, అకాడమిక్ పరిశ్రమ అనుసంధానం లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించబడింది. భారతదేశంతో పాటు వివిధ దేశాల నుంచి ప్రముఖ అకాడమిషియన్లు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రాథమిక పరిశోధనలతో పాటు అనువర్తిత ఏఐ పరిష్కారాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. బాధ్యతాయుతమైన, నైతిక విలువలతో కూడిన ఏఐ అభివృద్ధిలో విద్యాసంస్థల కీలక పాత్రను ఈ సదస్సు స్పష్టంగా చాటింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి. యెజ్ఞనారాయణ (ఐఐటీ హైదరాబాద్), డా. అమిత్ వర్మ (కోయిన్ ఎర్త్ టెక్నాలజీస్), డా. సుబ్రజిత్ సతపథి (డెలాయిట్), డా. ఎస్.కె. అల్తాఫ్ (టీయూ బెర్లిన్), డా. కృష్ణయ్య మోకురాల (టాంపెరే యూనివర్సిటీ, ఫిన్లాండ్) తదితరులు కీలక ప్రసంగాలు చేశారు. ఏఐ నిర్మాణాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలు, భవిష్యత్ పరిశోధనా సవాళ్లపై వారు విలువైన అవగాహనను అందించారు.ఈ సందర్భంగా కేఎల్‌హెచ్ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఇక భవిష్యత్ ఆలోచన మాత్రమే కాకుండా ప్రస్తుత జీవితాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారిందని తెలిపారు. థింక్ ఏఐ వంటి వేదికల ద్వారా పరిశోధన ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమకు అనుకూలమైన, నైతిక విలువలతో కూడిన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయగల విద్యార్థులను తయారుచేయడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సదస్సులో మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, హెల్త్‌కేర్, స్మార్ట్ సిటీలు, నైతిక ఏఐ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమర్పించిన 108 పరిశోధనా పత్రాలలో 28 పత్రాలు స్ప్రింగర్ సీసీఐఎస్ బుక్ సిరీస్‌లో ప్రచురణకు ఎంపికయ్యాయి. ప్రిన్సిపల్ డా. ఎ. రామకృష్ణ పర్యవేక్షణలో, కన్వీనర్ డా. సందీప్ రెడ్డి చిత్తెడ్డి నేతృత్వంలో ఈ సదస్సు సమర్థవంతంగా నిర్వహించబడింది. 'థింక్ ఏఐ 2025' ద్వారా కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్, ఆధునిక ఏఐ పరిశోధనకు కేంద్రంగా తన గుర్తింపును మరింత బలోపేతం చేసుకుంది.

# జై గణేశ్ యూత్ క్యాలెండర్ ఆవిష్కరణ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ అయ్యప్పపప గ్రౌండ్ జయ గణేశ్ యూత్ కల్చరల్ వింగ్ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. క్యాక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, జై గణేశ్ యూత్ కమిటీ సభ్యులు సోమ, రాహుల్, వినయ్, చిన్న, అజయ్, అశోక్, శరత్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టాలీవుడ్ స్టార్, పాన్ ఇండియా నటి సమంత రుత్ ప్రభు ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సమంత రూత్ ప్రభు చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాలు వంటివి శారీ కలెక్షన్లను చాలా బాగున్నాయి ఇక్కడ అని తెలిపారు భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను ఆమె వివరించారు భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంతృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయ నెయ్యుల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు మేము తయారు చేయిస్తాము అన్నారు. కొత్తగా ప్రారంభించిన సిరిమల్లె శారీస్ షోరూమ్‌లో కాంచీపురం సిల్క్స్, బనారసీ శారీలు, డిజైనర్ బ్రైడల్ వేర్, పండుగల కలెక్షన్లు, హ్యాండ్లూమ్ శారీలు మరియు ఆధునిక ఎథ్నిక్ డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. అన్ని వయస్సుల మహిళలకు, ప్రతి సందర్భానికి సరిపోయేలా ఈ కలెక్షన్లు రూపొందించబడ్డాయి. వినియోగదారులకు లగ్జరీ మరియు సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం కల్పించేలా షోరూమ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

### వరుసగా రెండోసారి ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' గుర్తింపు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు 2025, 26 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సర్టిఫికేషన్ వరుసగా రెండోసారి లభించింది. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా నిర్వహించిన సర్వే ఫలితాల మేరకు ఈ గుర్తింపు దక్కింది. ఈ ఏడాది నిర్వహించిన సర్వేలో 86 శాతం మంది ఉద్యోగులు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ పని చేయడానికి ఉత్తమ సంస్థగా అభిప్రాయపడ్డారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన సంస్థగా గుర్తింపు పొందింది. కార్యాలయ సంస్కృతి, ఉద్యోగుల అనుభవం, నాయకత్వ సామర్థ్యాలు, ఉద్యోగి నిలుపుదల, ఆవిష్కరణల వృద్ధి వంటి కీలక అంశాలపై సమగ్రంగా పరిశోధనలు నిర్వహించి సంస్థలను అంచనా వేస్తుంది. ఉద్యోగుల విశ్వాసం, పారదర్శకత, సమాన అవకాశాలు వంటి ప్రమాణాల ఆధారంగా సర్టిఫికేషన్ అందించడం ఈ సంస్థ ప్రత్యేకత. ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూ, "మా ఉద్యోగులే మా గొప్ప ఆస్తి అని మేము గట్టిగా నమ్ముతున్నాము. వరుసగా రెండో ఏడాది గ్రేట్ ప్లేస్ టు వర్క్–సర్టిఫైడ్ ా సంస్థగా గుర్తింపు పొందడం మా కోసం గర్వకారణం. పని జీవిత సమతుల్యత, వృద్ధి అవకాశాలు, ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని పెంపొందించడమే మా లక్ష్యం. మా బృందం వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగడానికి అనుకూల వాతావరణాన్ని అందిస్తాము" అని తెలిపారు గ్రేట్ ప్లేస్ టు వర్క్ పరిశోధనల ప్రకారం, సర్టిఫైడ్ సంస్థల్లో ఉద్యోగార్థులకు ఉత్తమ నాయకత్వం లభించే అవకాశం 4.5 రెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే, ఇలాంటి సంస్థల్లో చేరేందుకు 93 శాతం మంది ఉద్యోగులు ఆసక్తి చూపుతారు. న్యాయమైన జీతభత్యాలు, సంస్థ లాభాల్లో సమాన భాగస్వామ్యం, పదోన్నతుల్లో పారదర్శకత వంటి ప్రయోజనాలు ఈ సర్టిఫైడ్ కార్యాలయాల్లో ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయని నివేదిక పేర్కొంది.

## ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఉచిత వైద్య  వైద్య శిబిరం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీలో ఆర్.ఎన్.సి హాస్పిటల్ సౌజన్యంతో ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం అని అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో  ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.

ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్  ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు.

# భరత్ నగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## 'క్రిస్మస్' ఘనంగా జరుపుకోండి : భాగ్యనందే, అమీనుద్దీన్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్  పరిధి లోని భరత్ నగర్ లోని బాప్టిస్ట్ చర్చ్ లో శనివారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షు డు,తెలంగాణ ఉద్యమకారుడు మోనార్ భాగ్యనంద్ రావు, గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్ధీన్ హాజ రై క్రైస్తవులతో కలిసి క్రిస్మస్ సంబరాలను ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా ఆలపించిన క్రిస్మస్ గీతాలు ఆహుతులకు మధురానుభూతి నింపగా, ప్రతి ఒక్కరిలో క్రిస్మస్ స్ఫూర్తిని కలిగించాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, చర్చ్ ఫాదర్, క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి 'క్రిస్మస్' శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మోనార్ భాగ్యనంద్ రావు, అమీనుద్ధీన్

మాట్లాడుతూ  లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినం మానవాళికి శాంతి, సహనం,ప్రేమ, సేవ, ధాతృత్వం, కరుణ అనే సందేశాన్ని ఇస్తుందని ఇదే క్రిస్మస్ పండుగ పరామర్ధం అన్నారు. ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండుగ మీ అందరి జీవితంలో సుఖశాంతులను తీసుకుని రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాన్, బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కి ల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్, మౌలా లి డివిజన్ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, జాయింట్ సెక్రటరీ గౌలీకర్ దినేష్, మైనారిటీ నేత నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గీతాంజలి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : కూకట్ పల్లి గీతాంజలి టాలెంట్ స్కూల్ 23 వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజిలెన్స్ డీఎస్ పి శ్రీనివాస రావు పాల్గొని స్కూల్ చైర్మన్ పి .శ్రీనివాసరావు, డైరెక్టర్ వి. శ్రవణ్ కుమార్ ప్రిన్సిపల్ వి. హరితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు . సమాజంలో ఆడ, మగ తేడా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు . తల్లిదండ్రుల ఆలోచన విధానం మారినప్పుడే సమాజంలో అందరూ ఒకటే అనే భావన కలుగుతుందన్నారు. పిల్లలకు నైతిక విలువలను నేర్పించాలని సూచించారు. చిన్నతనం నుంచే పిల్లలు తమ తల్లిదండ్రులకు గౌరవాన్ని ఇవ్వాలన్నారు. స్కూల్ చైర్మన్ పి .శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. గీతాంజలి టాలెంట్ స్కూల్ మదర్ బ్రాంచ్ కూకట్ పల్లి లో ప్రారంభమై అనేక శాఖలుగా విస్తరించిందన్నారు. గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్ హరిత మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతి ప్రదర్శన ఆలోచింపజేసే విధంగా ప్రత్యేకంగా రూపొందించినట్టు తెలిపారు. సభకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## అయ్యప్ప దీక్షతో  ఆధ్యాత్మికత భావన పెంపు

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అయ్యప్ప దీక్షతో మానవునిలో క్రమశిక్షణ, ఆధ్యాత్మికత భావన మరింతగా పరిడవిల్లుతుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం ఆయన  గౌతంనగర్ డివిజన్ పరిధిలోని భవానినగర్ లో లక్ష్మీరాజు స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజకు హజరైనారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్ధ ప్రసాదాలు అందుకు న్నారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మానవుడిని క్రమశిక్షణ, ఆధ్యాత్మిక భావనతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల వైపుగా మంచి మార్గంలో నడిపిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి పడిపూజను అంగరంగ వైభవంగా జరుపుతున్న నిర్వాహ కుడు లక్ష్మీరాజుస్వామిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మల్కాజి గిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్బీ బీకే శ్రీనివాస్, గౌతంనగర్ , మౌలాలి, మల్కాజిగిరి డివిజన్ ల అధ్యక్షులు వైనాల ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్,  మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, గుండా నిరంజన్, సిరిగిరి రాజు, ఫరీద్, మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, సయ్యద్, యూసుఫ్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రిషికా యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

### త్రిషికను ఆశీర్వదించిన ప్రముఖులు, యాదవ సంఘం పెద్దలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహబూబ్‌నగర్  ధనలక్ష్మి కన్వేన్షన్  హాల్‌లో యాదవ సంఘం నాయకుడు దాసరి వెంకట నర్సయ్య యాదవ్ మనుమరాలు త్రిషిక యాదవ్  పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, యాదవ సంఘంనాయకులు హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వేడుకల్లో యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ పాల్గొని త్రిషికను ఆశీర్వదించారు. కార్యక్రమంలో యాదవ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బోయిని మహేష్ యాదవ్, పలువురు యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో... బీఆర్ఎస్‌లో భారీగా యువత చేరిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంత్ విహార్ కాల నీలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏకే మురు గేష్ ఆధ్వర్యంలో యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై, పార్టీలో చేరిన యువతకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మూలాధారమని, తెలం గాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యువత చురుకై న పాత్ర పోషించాలని పిలుపునిచ్చా రు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావంతో యువత పార్టీ వైపు ఆకర్షితులవు తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో హిమబిందు, నరేష్, ప్రణవ్, వినీత్, శ్రీకాంత్ కార్తీక్, కృష్ణ ,సంతోష్, బాలమణి, సంతోష, ముంతాజ్ ఉన్నారు.

తాళ్ళబస్తీ స్మశాన వాటికలో వాటర్ ట్యాంక్ ప్రారంభం
అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,
ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళ బస్తీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోర్ వెల్ నీటి సదుపాయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించ డం అత్యంత అవసరమని, ముఖ్యంగా నీటి సదుపాయం ఉండటం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కాలనీ లో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు బద్దం పరుశు రాంరెడ్డి ఏకే మురుగేష్ ,కృష్ణ సంజీవరావు, వంశీ,ఇబ్రహీం,స్థానికులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రిస్మస్ శాంతి, ప్రేమకు ప్రతీక: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఆరంభ టౌన్షిప్, పాపిరెడ్డి కాలనీల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్రైస్తవ సోదరిమణులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, పాస్టర్ డేనియల్ రాజ్, పాస్టర్ దేవానందం, ఆశ్రఫ్, ఆరంభ టౌన్షిప్ మాజీ ప్రెసిడెంట్ రవీంద్ర రాథోడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, బస్వయ్య, షఫీ, అనిల్, సత్యనారాయణ, సుమన్, కిషోర్, బాలరాజ్, కిషోర్, గురుప్రసాద్, అశోక్, కుమారి, కళ్యాణి, దీప, సబియా, అరుణ్, ప్రసాద్, తిమోతి, రాజశేఖర్, అనిల్, శివాజీ, అంజయ్య స్థానికవాసులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాది హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది : నర్సారెడ్డి భూపతి రెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ :పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాది హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ఉపాధి హామీ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరుని తొలగించడం యావత్ భారతజాతినే అవమానపరచడమేనని నర్సారెడ్డి భూపతి రెడ్డి మండిపడ్డారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం నరేంద్ర మోడీ, అమిత్ షా రాజకీయ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ పథకం ఫిబ్రవరి 2, 2006 అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి హామీ కోసం ఏర్పాటు చేశారని, దీని ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం, సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించడం దీనికి జాతిపిత మహాత్ముని పేరు పెట్టడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించి పేదల ఉపాధిని తూట్లు పొడిచేందుకు సన్నద్ధం అవుతుందని ఇది వారి కుటిల రాజకీయ నిదర్శనమని. అన్నారు. భారతదేశంలో మహాత్మా గాంధీ పేరుని వారి చరిత్రని తొలగించాలని చేస్తున్న బిజెపి ప్రయత్నం ఎప్పటికీ సఫలీకృతం కాదని, భారతదేశం ఉన్నంతకాలం మహాత్ముని పేరు, ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి దేశ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలచెలిమి జాతీయ కథల విజేతలకు బహుమతుల ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాలచెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల%-%2025 కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్, స్ట్రీట్ నం.13 లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా బాలసాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ జాతీయ స్థాయి కథల పోటీలు మూడు విభాగాల్లో పెద్దలు రాసిన బాలల కథలు , యువత రాసిన బాలల కథలు , పాఠశాల విద్యార్థులు రాసిన కథలు గా నిర్వహించబడాయి. నిపుణులైన జ్యూరీ సభ్యుల బృందం పోటీలో వచ్చిన కథలను సమగ్రంగా పరిశీలించి, మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి మొత్తం 36 మంది విజేతలను ఎంపిక చేసింది. బహుమతుల కారక్రమ ప్రారంభోత్సవానికి గరిపల్లి అశోక్ ఆహ్వానించగా, మణికొండ వేదకుమార్ సభకు అధ్యక్షత వహించారు .ముఖ్య అతిథిగా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ రియాజ్ , అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ డా. రావి శారద, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితా దేవి గారలు పాల్గొన్నారు సభాధ్యక్షులు మణికొండ వేదకుమార్ గారు మాట్లాడుతూ నవంబర్ 20న 2019 మొదటి గ్రంథాలయం పోచంపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. కరోనా సమయంలో మాస్క్ తో బాలచెలిమి గ్రంథాలయాలు పనిచేశాయన్నారు. గరిపల్లి అశోక్ కన్వీనర్ గా గ్రంథాలయాలు స్థాపన విస్తృతం చేయడం జరిగింది.

బాలచెలిమి కార్యక్రమాలు విరివిగా సాగుతాయన్నారు.డా.రియాజ్ గారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి సంకలనాలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. శ్రీమతి రావి శారద మాట్లాడుతూ పుస్తకాలను ప్రేమించి, చదివింది, రాయించడం గొప్ప విషయమన్నారు.పుస్తకాలు చదవడం అలవాటైతేనే పిల్లలు ఎదుగు తారన్నారు.

డాఎం రఘుగారు మాట్లాడుతూ మణికొండ వేదకుమార్ గారు బాలచెలిమిద్వారా బాలసాహిత్య విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. అతిథులు గజిటెడ్ హెచ్ఎం కొమ్మ వరవు కృష్ణమ, తడకపాల్ గ్రంథాలయ నిర్వాహకులు ప్రవీణ్ శర్మ, పైడిమర్రి గిరిజ , కూరెళ్ళ శ్రీనివాస్,మాడభూషి లలితా దేవి, రావి శారద , అమ్మిన శ్రీనివాస రాజు తదితరులు బాలసాహితీ ప్రపంచంగా బాలచెలిమిని వేదకుమార్ తీసుకవెళ్తున్నారన్నారు. డా? రియజ్ గారి చేతుల మీదుగా నూతన గ్రంథాలయాల పుస్తకాల సెట్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరవాది నీరజ,పుప్పాల కృష్ణ మూర్తి,భీంపల్లి శ్రీకాంత్ ,అమ్మిన శ్రీనివాస రాజు, గిరిజ,వడ్డేపల్లి వెంకటేష్ ,హస్మతుల్లా, బైతి దుర్గయ్య , రాజమౌళి మరియు బహుమతుల విజేతలు, ఆర్టిస్ట్స్, న్యాయ నిర్ణయనేతలు,గ్రంథాలయ నిర్వాహకులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 2014-2022 కార్యవర్గం హయాంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ,నిధుల మళ్లింపుపై హైదరాబాద్ బుక్‌ఫెయిర్ నూతన కమిటీ ఆగ్రహం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రతిష్టాత్మక హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో యాకూబ్‌తో పాటు ప్రధానకార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాలురెడ్డి పాల్గొన్నారు. 2014-2022వరకు కొనసాగిన గత కార్యవర్గం హయాంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ,నిధుల మళ్లింపుపై బుక్‌ఫెయిర్‌నూతన కార్యవర్గం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది.మాజీ బాధ్యులను బ్లాక్‌లిస్టులో పెట్టమన్నారు.జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థికసహాయం బ్యాంకు రికార్డుల్లో కన్పించలేదన్నారు.ప్రస్తుత కమిటీపై సామాజిక మాధ్యమాల్లో ఆరోపణ ఎదుర్కొంటున్న పాత కమిటీప్రతినిధులు చేస్తున్న ఆరోపణాలను తాము ఖండిస్తున్నామన్నారు.

# అనాధ పిల్లలకు అల్పాహారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం అనాద పిల్లలకు అల్పాహారం అంద జేశారు. కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనాథ పిల్లలకు అందజేశామని సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్థోమత ఉన్న ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్‌అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్‌లు తెలిపారు.